ప్రజాశక్తి

గురువారం 22 ఆగస్టు 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

జిజిహెచ్‌లో భద్రత డొల్ల



ఆస్పత్రిలో నిశిరాత్రి వేళ తనిఖీలు చేస్తున్న సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

- యథేచ్ఛగా అనధికారిక వ్యక్తుల సంచారం
- రాత్రి వేళ డ్రగ్స్, మద్యం సేవించి సంచరిస్తున్న ఆకతాయిలు
- వార్డు బాయ్స్ నియామకాన్ని పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో భద్రతా ప్రమాణాలు ప్రశ్నార్థకమయ్యాయి. కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటన దేశం మొత్తం కుదిపివేస్తున్న తరుణంలో రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రభుత్వ ఆస్పత్రుల్లో కీలకంగా ఉన్న జిజిహెచ్‌లో భద్రత వ్యవస్థ లోపాలు చర్చనీయాంశంగా మారాయి. రోగులకు, వారి సహాయకులతో అనధికారిక సిబ్బంది అనుచితంగా ప్రవర్తించిన ఘటనలున్నాయి. రోగుల సహాయకుల ముసుగులో అనేక మంది అపరిచితులు ఆస్పత్రిలో సంచరిస్తున్నారు. వివిధ ఏజెన్సీల కింద పనిచేసే కాంట్రాక్టు సంస్థలు అధికారికంగా కొంత మందిని నియమించి అనధికారికంగా మరికొంత మందిని ప్రోత్సహిస్తుంటారు. దీంతో రోగులకు, వారి సహాయకులకు, పారామెడికల్ సిబ్బందికి, జూనియర్ డాక్టర్‌ల భద్రతకు కూడా ముప్పు నెలకొంటోంది. గేటు వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసే పంపే భద్రతా వ్యవస్థ కూడా లేదు. తగిన గుర్తింపు కార్డులు లేకుండా అనధికార వ్యక్తులు ఎంతో మంది ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తుంటారు. దొరికితే దొంగ...దొరక్కపోతే సినీ ఫక్కిలో వైద్య సిబ్బంది వేషంలో వివిధ పనులు చక్కబెడుతుంటారు.

ఇటీవల అత్యవసర విభాగంలో సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తనిఖీ చేయగా ప్రైవేటు రక్త పరీక్షా కేంద్రంలో పనిచేసే యువకుడు శ్యాంపిల్స్ తీసుకుని వెళుతుండగా తారసపడ్డారు. బయట వ్యక్తులు అత్యవసర విభాగంలోకి ఎలా వస్తారని ఆయన నిలదీశారు. ఈలోగా అతను జారుకున్నాడు. ఈసిజి, సిటీ స్కానింగ్, ఎక్స్‌రే, ఎంఆర్ఐ స్కానింగ్‌లో ఎవరు పనిచేస్తున్నారు? వారి గుర్తింపు కార్డులు, డ్రెస్ కోడ్ వారి వ్యక్తిగత వివరాలు, ధ్రువీకరణపత్రాలు తీసుకునే వ్యవస్థ సరిగా ఉండటం లేదు. గతంలో అనధికారిక వ్యక్తి మహిళకు ఈసిజి తీసేందుకు ఆమె వస్త్రాలు తొలగించి అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలున్నాయి. పారామెడికల్ సేవల్లో మహిళలకు సంబంధించిన పరీక్షలకు పురుషులను వినియోగించడం ఇప్పటికే విమర్శలకు దారితీస్తోంది. జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది యథేచ్ఛగా రాత్రి వేళ ఆస్పత్రి బయటకు వెళ్లి రావడాన్ని ఇటీవల సూపరింటెండెంట్ రాత్రి తనిఖీల్లో భయటపడింది. మీరే

2లో



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

15 రకాల భూ సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య
- విత్తనాల సరఫరా, పరిహారం పంపిణీలో ప్రభుత్వం విఫలం
- సిపిఎం పల్నాడు జిల్లాకార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వచ్చే నెల 1 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న రెవెన్యూ సదస్సుల్లో భూములకు సంబంధించి 15 రకాల భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. కృష్ణయ్య మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో చుక్కల భూములు, 22ఎ, అటవీ భూములు, అసైన్డ్ భూముల సమస్యల ఎన్నో ఉన్నాయని రెవెన్యూ సదస్సుల ఎజెండాలో ఆయా భూముల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇసుక ఉచితం అని సిఎం ప్రకటించినా ధరలు ఏమాత్రం తగ్గలేదని, దీనిపై సమగ్రమైన విధానాన్ని అమలు చేయాలని అన్నారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగిస్తే తగులు పెట్టాలని యువగళం పాదయాత్రలో చెప్పిన మంత్రి లోకేష్ దీనిపై స్పష్టమైన వైఖరి ప్రకటించలేదని, ఒకవైపు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తామని చెబుతూనే మీటర్లు కూడా ఉంటాయని చెబుతున్నారని విమర్శించారు. పంటల బీమాకు సంబంధించి కూడా పాలసీ విధానాలు సవ్యంగా లేవని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 సిలిండర్ల విధానం, నూతన రేషన్ కార్డుల ప్రక్రియపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాజధానిలో పాలనా భవనాలు నిర్మించాలన్నా, భూములిచ్చిన

2లో



5లో

గుంటూరులో నిరసన ప్రదర్శన చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగినులు

కలకత్తా ఘటనపై కొనసాగిన నిరసన వెల్లువ



7లో

తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న మాల సంఘాల నాయకులు

ఎస్సీ వర్గీకరణపై 'సుప్రీం'తీర్పుపై నిరసన

మినీ గోకులం.. బినామీల పరం..

- పల్నాడు జిల్లాకు 700 మినీ గోకులాలు
- ఉపాధి హామీ పథకం ద్వారా 90 శాతం రాయితీ
- పంచుకునేందుకు పోటీ పడుతున్న నాయకులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పశుపోషకులను, జీవాల పెంపకం దారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ గోకులాల పథకం అక్రమార్కుల వరమవుతోంది. పశు పోషకలకు 90 శాతం, జీవాల పెంపకం దారులకు 70 శాతం మేర రాయితీ ఇవ్వాలని నిర్ణయించిన ఈ పథకంలో భాగంగా మండలానికి 25 మినీ గోకులాల యూనిట్లు చొప్పున మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. దీనిలో భాగంగా పల్నాడు జిల్లాకు 700 మినీ గోకులాలను కేటాయిస్తూ అర్హులైన చిన్న సన్న కారు రైతులు, పశుపోషకులు, జీవాల పెంపకం దారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానించింది.



గత నెల రోజులుగా పశుసంవర్ధక శాఖ అధికారులు ఆయా నియోజకవర్గాల్లోని ఏడీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టి మండలానికి 25 చొప్పున లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. 90 శాతం ఉపాధి హామీ నిధులు, 10 శాతం లబ్ధిదారులు వాటా భరించాల్సి ఉంటుంది. 90 శాతం రాయితీ వర్తించడంతో మినీ గోకులాల పేరుతో నిధులను కాజేసేందుకు ఆయా నియోజవర్గంలోని మండల గ్రామస్థాయిలో అధికార పార్టీ నాయకులు పోటీలు పడుతున్నారు. మినీ గోకులం పథకం ద్వారా రెండు పశువులు ఉన్న రైతు షెడ్డు నిర్మాణానికి యూనిటీ విలువ రూ.1.15 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. దీనిలో ఉపాధి హామీ ద్వారా రూ.1.03

2లో



తాడికొండలో ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న ఈమని అప్పారావు, ఇతర నాయకులు

గ్రామ సభల్లో కూలీలను భాగస్వామ్యం చేయాలి

ప్రజాశక్తి - తాడికొండ, పెదకాకాని

ఉపాధి హామీ పనులపై రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నిర్వహించే గ్రా సభల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, సభల్లో కూలీలంతా పాల్గొనేలా వారిని భాగస్వామ్యం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు కోరారు. ఈ మేరకు తాడికొండ ఎంపిడిఒ ఎ.దీప్తికి బుధవారం వినతిపత్రం ఇచ్చారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ 100 రోజుల పనులు కల్పించేలా పనులు గుర్తించాలని, మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పనులు

2లో

మండలి ప్రతిపక్ష నేత పదవికి లేళ్ల రాజీనామా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : శాసన మండలి ప్రతిపక్ష నేత పదవికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాజీనామా చేశారు. సీనియర్ నాయకులు బొత్సా సత్యనారాయణ ఇటీవల విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఆయనకు ప్రతిపక్ష నాయకుడిగా అవకాశం ఇచ్చేందుకు తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన బుధవారం మీడియాకు తెలిపారు. మండలిలో నూతనంగా ప్రతిపక్ష నాయకుడిగా ఎంపిక అయిన బొత్సాను గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

ఆక్రమణలు తొలగించేందుకు భద్రత ఇవ్వండి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు : ఆక్రమణలు తొలగించేందుకు భద్రతను ఇవ్వాలని ప్రత్తిపాడు ఎస్ఐ నాగేంద్ర ను డి ఎల్ పి ఓ కే లక్ష్మణరావు కోరారు. మంచినీటి చెరువు కట్టపై ఉన్న ఆక్రమణలను భద్రత నడుమ తొలగించలని అధికారులు భావించారు. గతంలో తొలగింపు సమయంలో దాడులు జరిగిన అంశాన్ని దష్టిలో ఉంచుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఆక్రమణలు తొలగించేటప్పుడు అవాంఛనీయమైన సంఘటనలు కూడా చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించి తొలగించాలని ఎస్ఐకి తెలిపారు. స్పందించిన ఎస్ఐ పై అధికారులకు తెలియజేసి భద్రతను కల్పిస్తామని తెలిపారు.

గ్రామ సభల్లో కూలీలను భాగస్వామ్యం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో కొంతమందికి ఉపాధి కల్పించి కొందరిని పనికి తీసుకెళ్లకుండా ఆపిన సంఘటనలున్నాయని గుర్తు చేశారు. ఇదే అంశంపై పెదకాకానిలోనూ ఎంపిడిఒకు సిఐటియు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమాల్లో నాయకులు సిహెచ్.భాస్కరరావు, బి.భద్రయ్య, జోజి, ఎన్.శివాజి, జి.రాజారమేష్ తదితరులున్నారు.

కొమ్మమూరు కెనాల్ సాగునీటి తరలింపు

ప్రజాశక్తి - తెనాలి : సాగునీటి కోసం తంగెళ్లమూడి, కొలకలూరు, కాజీపేట, హాఫ్‌పేట రైతులు ఆందోళన చేస్తున్న క్రమంలో చివరి భూములకు నీరు అందించటం అధికారులకు స్థానికంగా సమస్యగా మారింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఇఇ ఎస్.మల్లికార్జున, డిఇ ప్రసాద్, ఎఇ వెంకటేశ్వరరావు బుధవారం రాత్రి రంగంలోకి దిగారు. ప్రత్యామ్నాయ పద్ధతులలో సాగునీటిని అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులోభాగంగా కొలకలూరు కొమ్మమూరు కెనాల్ నుంచి ఇంజన్ల ద్వారా నీటిని పంప్ చేసి హైలెవెల్ ఛానల్‌కు తరలిస్తున్నారు. ఈ ప్రయత్నం తంగెళ్ళమూడి ప్రాంతంలోని చివరి భూముల రైతుల సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇలాంటి పరిస్థితులను పర్యవేక్షించాల్సిన లస్కర్ల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులే రాత్రివేళ టార్చ్‌లైట్లు వేసుకుని మరీ కాలవగట్ల వెంట తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తాత్కాలిక పద్ధతి ద్వారా లక్కర్లను నియమించుకునే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు ఆ దిశగా ప్రయత్నించకపోవడంతో లాకులపై పర్యవేక్షణ కరువైందని, ఫలితంగా హైలెవెల్ ఛానల్‌లో నీటి విడుదల ఉన్నా దిగువ ప్రాంత రైతులకు అందని పరిస్థితి నెలకొంది. రైతుల సాగునీటి సమస్యలను అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా లస్కర్లను తాత్కాలిక పద్ధతిలోనైనా అధికారులు నియమించాలని రైతుల కోరుతున్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-పెదనందిపాడు : పలు చోరీ కేసుల్లో ముగ్గుర్ని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.ఐదు లక్షల నగలను పెదనందిపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వెంకన్న చౌదరి, ఎస్ఐ రాజ్‌కుమార్ బుధవారం తెలిపారు. గోరంట్ల ప్రాంతానికి చెందిన చిల్లర సురేష్, జల్లెపల్లి వెంకటేశ్వరరావు, ముత్యాల అనిల్‌ను అబ్బినేనిగుంటపాలెం అడ్డరోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. చిల్లర సురేష్ వివిధ రాష్ట్రాల్లో 100 దొంగతనాల కేసుల్లో నిందితుడు. పలు మార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ఇనుపరాడ్లు, గ్యాస్ కట్టర్‌తో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతుంటారని తెలిపారు. తాజాగా పెదనందిపాడు, ఏలూరు జిల్లా చింతలపూడి, ధర్మాజీగూడెం తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారు. వీరిని కోర్టులో హాజరుపరిచారు.

మినీ గోకులం.. బినామీల పరం..

(మొదటి పేజీ తరువాయి)

లక్షలు లభించగా లబ్ధిదారుడు రూ.11500 చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు పశువులున్న పశు పోషకుడు మినీ గోకులం యూనిట్ విలువ రూ.1.85 లక్షలు మంజూరు చేస్తుంది. దీనిలో ఉపాధి హామీ నిధులు రూ.1.66 లక్షల నగదు రైతు వాటా రూ.18500 చెల్లించాల్సి ఉంటుంది. ఆరు పశువుల మినీ గోకులం యూనిట్ విలువ రూ.2.30 లక్షలు కాగా ఉపాధి హామీ ద్వారా రూ.2.07 లక్షలు రాయితీ ఇవ్వగా, రైతువాటా రూ.23 వేలు చెల్లిస్తే సరిపోతుంది. 20 జీవాల షెడ్‌కు రూ.1.30 లక్షలు యూనిట్ విలువ కాగా, ఉపాధి హామీ నుండి 90 వేలు రైతు వాట రూ.39 వేలు చెల్లించాల్సి ఉంది. 50 జీవాల షెడ్డుకు యూనిట్ విలువ రూ.2.30 లక్షలు కాగా, ఉపాధి హామీ ద్వారా రూ.1.61 లక్షలు, రైతు వాటా రూ.69వేలు చెల్లిస్తే సరిపోతుంది. 100 కోళ్ల షెడ్డుకు రూ.87 వేలు యూనిట్ విలువ ఉండగా, ఉపాధి హామీ నిధులు రూ.60,900 ఇస్తుంది. ఆ రైతు కేవలం రూ.26 వేలు చెల్లిస్తే సరిపోతుంది. 200 కోట్లు ఉన్న షెడ్డు ఏర్పాటుకు యూనిట్ విలువ 1.32 లక్షలు కాగా 92,400 ఉపాధి హామీ నిధులు రూ.39 వేలు చెల్లిస్తే సరిపోతుంది.

పశుపోషకులకు 90 శాతం, జీవాల పెంపకం దారులకు 70 శాతం రాయితీతో మినీ గోకులాలు షెడ్లు ఉపాధి మామీ ద్వారా వర్తించడంతో ఆ నిధులను కాజేసేందుకు నాయకులు సంబంధిత అధికారులకు ఒత్తిళ్లు తెచ్చి నిజమైన సన్న చిన్న చిన్నగా రైతులకు, లబ్ధిదారులకు తీరని నిర్ణయం చేస్తున్నారు. జిల్లాలోని 27 మండలాల్లో మండలానికి 25 చొప్పున మినీ గోకులాలు కేటాయిస్తే, ఒక్కొక్క మండలం నుండి 70 నుంచి 80 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మినీ గోకులాల పథకానికి దరిద్రరేఖకు దిగువ ప్రాంతంలో ఉన్న సన్న చిన్న కారు రైతులు, అంగవైకల్యం యజమాని కుటుంబాలు పశు పోషకులు, జీవాల పెంపకం దారులు అర్హులు.

గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన మినీ గోపులాలను వైసిపి విస్మరించింది. తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేద పశు పోషకులను, జీవాల పెంపకం దారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మినీ గోకులాలను తీసుకువచ్చింది. 90 శాతం రాయితీతో ఉపాధి హామీ నిధులు ఉచితంగా రావటంతో ఒక్కొక్క యూనిట్‌కు రూ.లక్ష నుండి రెండు లక్షల వరకు వస్తున్నాయి. దీనితో జిల్లాలోని మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల, పెదకూరపాడు, వినుకొండ నియోజకవర్గాల్లోని 27 మండలాల్లో అధికార పార్టీకి చెందిన మండల గ్రామస్థాయి నాయకులు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలతో లబ్ధిదారులకు న్యాయం చేస్తున్నామని చెప్పి అధిక శాతం వారే బినామీ పేర్లతో దరఖాస్తులు చేసి లక్షలు స్వాహా చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే దరఖాస్తులను ఆయా పంచాయతీ సెక్రెటరీ సర్పంచుల ద్వారా తీర్మానాలు చేయించి సచివాలయ యానిమల్ అసిస్టెంట్ ద్వారా పశు వైద్యుల నిర్ధారణతో నియోజకవర్గ పశుసంవర్ధక శాఖ అధికారికి దరఖాస్తులు పంపి అక్కడి నుంచి ద్వామా పిడికి పంపారు. మరో నెలలో విచారణ పూర్తి చేసి విడతలవారీగా ఉపాధి హామీ నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే నిజమైన పశుపోషకులు, జీవాల పెంపకం దారులు లేరనే వాదనలు వినిపిస్తున్నాయి. అయ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు తప్పుడు సమాచారం ఇచ్చి బినామీ పేర్లతో మినీ గోకులాల పథకాన్ని రాజేశ ప్రయత్నం చేస్తున్నారని నిజమైన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు మండలాల వారిగా తీసుకున్న దరఖాస్తులను నిష్పక్షపాతంగా పరిశీలిస్తే నాయకుల స్వార్థం అవినీతి బయటపడుతుందని వారంటున్నారు.

జిల్లాకు 700 మినీ గోకులాలు

పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామారావు

పల్నాడు జిల్లాకు 700 మినీ గోకులాలు మంజూరయ్యాయి. 27 మండలాల కాను ఒక్కొక్క మండలానికి 25 చొప్పున మినీ గోకులాలు మంజూరుకు అనుమతిచ్చారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా 90 శాతం, 10 శాతం రైతు వాటాతో పథకం వర్తిస్తుంది. ఇప్పటివరకు 600 మినీ గోకులాలు దరఖాస్తులను నిర్ధారణ చేసి డ్వామ పీడీ కార్యాలయానికి పంపించాం. పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని, నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిదారులకు నేరుగా వస్తుంది. పశుపోషకులు, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండాలని వివరించారు.

15 రకాల భూ సమస్యలను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు న్యాయం చేయాలన్నా రూ.లక్ష కోట్లు అవసరం ఉంటుందన్నారు. ప్రత్యేక హోదా విభజన హామీలు వంటి కీలకమైన అంశాలను వదిలేసి ప్రపంచ బ్యాంకు తోక పట్టుకొని పోవటం వల్ల ప్రయోజనం లేదన్నారు. నదుల అనుసంధానం ప్రాజెక్టులు నిర్మాణం ద్వారా రాష్ట్రం సస్య శ్యామలం అవుతుందని గుర్తు చేశారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు రాయితీ రుణాలు సిసిఆర్సి కార్డులు ఉన్న కౌలు రైతులకు సైతం అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయలన్నారు.

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ జలాశయంలో ఆశించిన మేర నీటి లబ్ధితో ఉన్న నేపథ్యంలో పల్నాడు రైతులు వరి సాగుకు ఉపక్రమిస్తారని తెలిసి కూడా ప్రభుత్వం రైతులకు కావలసిన విత్తనాలను సరఫరా చేయడంలో విఫలమైందని, విత్తనాల కోసం బారులు తీరిన రైతులను పోలీసుల ద్వారా తరిమి కొట్టారని గుర్తు చేశారు. పల్నాడు జిల్లాలో అధిక శాతం భూములు సేకరించిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాల్సి ఉన్నా దీనిపై చర్చ జరపలేదన్నారు. నదుల అనుసంధానానికి అయ్యే ఖర్చులతో పాటు రైతుల భూములకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 4 సార్లు శంకుస్థాపన చేసిన వరికపూడిసెల పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు కూలి బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ ముగిస్తున్నా కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు పూర్తిస్థాయిలో మంజూరు చేయకపోవడంతో వారు పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడుతున్నారని, కార్డులున్న వారికీ రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు మొండి చేయి చూపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వ పెద్దలు బ్యాంకులతో సమావేశం జరిపి రైతులకు పూర్తిస్థాయిలో రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ బిజెపి విధానాలతో రాష్ట్రానికి దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని, బిజెపితో అంట కాగుతున్న పార్టీలకు సైతం ప్రమాదం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, కె.హనుమంత్‌రెడ్డి, ఎ జమహేష్, జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

టిడ్కో ప్లాట్లు అద్దెకిస్తే వెనక్కు తీసుకుంటాం

ప్రజాశక్తి - పొన్నూరు : టిడ్కో ఇళ్లల లబ్ధిదార్లు ఉంటున్నారా? లేదా ఇతరులు అద్దెకు ఉంటున్నారా? అనేది తనిఖీ చేయాలని, ఎవరైనా అద్దెకు ఇచ్చి ఉంటే ఆ ప్లాట్లను అధికారులు వెనక్కు తీసుకుంటారని ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలులోని టిడ్కో గృహ సముదాయాలను జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వి.మార్కండేయబాబుతో కలిసి ఎమ్మెల్యే బుధవారం సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. నీరు, పారిశుధ్యం, పోలీస్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు చెప్పారు. అనంతరం ప్రతి బ్లాక్‌ను తనిఖీ చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదార్ల నుండి ఎవరైనా ప్లాట్లను కొంటే అది చెల్లుబాటు కాదని, ఆయా ప్లాట్‌లను మున్సిపాలిటీ వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు. సముదాయం వద్ద కనీస సౌకర్యాలైన నీరు, వీధిదీపాలు, పరిసరాల పరిశుభ్రత తదితరాలను ఏజెన్సీ పర్యవేక్షించాలన్నారు. ఇంకా రిజిస్ట్రేషన్ కానీ ప్లాట్లకు సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు ఏవైనా సమస్యలను బ్యాంకర్లతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. పోలీసులు ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఇక్కడ అన్ని కులాల, మతాల వారు నివాసం ఉంటున్నారని అందరూ కలసికట్టుగా ఉండాలని కోరారు.

జిజిహెచ్‌లో భద్రత డొల్ల

(మొదటి పేజీ తరువాయి)

ఇలా చేస్తే సాధారణ వ్యక్తులను ఎలా నియంత్రిస్తామని ఆయన జూనియర్‌వైద్యులను నిలదీశారు. వీరు కూడా సరైన యూనిఫాం వేసుకోకపోవడం వల్ల ఎవరు వైద్యులు ఎవరు కాదో తెలియడం లేదంటున్నారు.

కలకత్తా ఘటన నేపథ్యంలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. రోగులకు సంబంధం లేని వ్యక్తులు ఆసుపత్రి ప్రాంగణంలో అనేకమంది ఉన్నట్లు గుర్తించారు. వీరు పూర్తిగా మద్యం మత్తులో ఉన్నట్లు కనుగొన్నారు. అసలు రోగులతో సంబంధం లేని వ్యక్తులు హాస్పిటల్‌లోకి ఎందుకు వచ్చారో ఆరా తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. జిజిహెచ్ పక్కనే గుంటూరు రైల్వే స్టేషన్ ఉండటంతో ఆక్కడ సంచరించే బిచ్చగాళ్లు, అనాథలు కూడా రాత్రి వేళల్లో మద్యం సేవించి జీజీహెచ్ ప్రాంగణంలోకి వస్తున్నట్లు తెలిసింది. దీంతో సూపరింటెండెంట్ సెక్యూరిటీ సిబ్బందికి తక్షణమే వారందరిని బటయకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. రోగులకు సంబంధించి ఒకరిద్దరూ మించి సహాయకులు ఉన్నట్లుగా సూపరింటెండెంట్ తనిఖీల్లో బయటపడింది. జిజిహెచ్‌లో డగ్స్ వినియోగం, మద్యం సేవించి వచ్చే వారి అపరిచితులు సంచారాన్ని నియంత్రించడానికి పటిష్ట వ్యవస్థ లేదు. ప్రాథమిక దశలో నియంత్రణ లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.

రోగి సహాయకులను నియంత్రించడం సాధ్యమేనా?

ఆస్పత్రుల్లో రద్దీ తగ్గించడానికి రోగుల వెంట వచ్చే వారి సహాయకులను నియంత్రించాలని ఉన్నతాధికారులు చెబుతుంటారు. కానీ సహాయకులు రావడానికి ఆస్పత్రులలో క్షేత్రస్థాయిలో రోగులకు ఉపయోగపడే సిబ్బంది లేకపోవడం ప్రధాన కారణంగా కన్పిస్తోంది. పారామెడికల్ సిబ్బందిని ఎంతమందిని నియమించినా వార్డు బాయ్స్ నియామకాలపై అధికారులు పట్టించుకోవ డం లేదు. జిజిహెచ్‌కు వచ్చిన ఒక రోగి అంబులెన్స్ నుంచి దింపడానికి, అత్యవసర వార్డులోకి వెళ్లడానికి వార్డు బాయ్స్ అందుబాటులో ఉండటం లేదు. ఏళ్ల తరబడి సిబ్బంది కొరత అంటూ అధికారులు దాటవేస్తారు. రోగుల సేవలోనే ఉండాల్సిన సహాయకులకు ఇతర అవసరాలకు వినియోగిస్తుంటారు. దీంతో రోగుల తమ రక్తసంబంధీకుల సహాయం తీసుకోవడం అనివార్యంగా మారింది. స్కానింగ్, రక్తపరీక్షలు, ఒక వార్డు నుంచి మరొక వార్డుకు స్ట్రెచ్చర్‌పై తీసుకువెళ్లడానికి రోగి కుటుంబీకులే వెళ్లాల్సిన పరిస్థితి. ఇందుకు కనీసం ఇద్దరు లేదా ముగ్గురి సహాయం అవసరం అవుతోంది. రోగికి సిటీ స్కాన్ కావాలంటే అత్యవసర విభాగం నుంచి 200 మీటర్ల దూరంలో ఉన్న నార్కో స్కానింగ్ సెంటర్ పై అంతస్తుకు వెళ్లాల్సిన పరిస్థితి. ఒక మనిషి స్ట్రెచ్చర్‌పై రోగిని ఇంత దూరం, గతుకుల రోడ్లపై తీసుకువెళ్లడం ఎలా సాధ్యం అన్న ప్రశ్నకు అధికారుల నుంచి జవాబు లేదు. బాయ్స్ కోసం గంటల తరబడి వేచి ఉంటే ఈలోపు చికిత్స ప్రారంభం కాక స్రక్టర్‌పైనే ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు లేకపోలేదు. కీలకమైన వార్డు బాయ్స్‌ను రోగులకు అందుబాటులో ఉంచకుండా సహాయకులను నియంత్రించడం ఎలా సాధ్యమనే ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు. ఐదేళ్లుగా వార్డు బాయ్స్ పోస్టులు 200 వరకు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నా వీటిని భర్తీ చేయడం లేదు. రోగుల సహాయకులతో పాటు పారామెడికల్ రంగంలో సేవలన్నీ ప్రైవేటు ఏజెన్సీల గుప్పిట్లో ఉండటం వల్ల వారి ద్వారా వచ్చే అనధికారిక వ్యక్తులను నియంత్రించాలని వైద్య సిబ్బంది చెబుతున్నారు.

రష్యాలో ఎల్బ్రస్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన తాడేపల్లి యువతి

ప్రజాశక్తి - తాడేపల్లి

రష్యా, ఐరోపాలో ఎత్తైన పర్వతమైన ఎల్బ్రస్ పర్వతాన్ని తాడేపల్లికి చెందిన యువతి అన్నపూర్ణ అధిరోహించారు. నిద్రాణంగా ఉన్న అగ్నిపర్వమైన ఇది సముద్ర మట్టానికి 5,642 మీ (18,510 అడుగులు) ఎత్తులో ఉంది. యురేషియా సూపర్ ఖండంలో ఎత్తైన స్ట్రాటోవోల్కానో, ప్రపంచంలోని పదవ-అత్యంత ప్రముఖ శిఖరం. ఈ శిఖరాన్ని అలవోకగా అధిరోహించిన అన్నపూర్ణ ప్రస్తుతం రష్యాలో ఉన్నారు. 24న తాడేపల్లికి రానున్నారు.



పర్వత శిఖరంపై అన్నపూర్ణ

'వైసిపి రౌడీల నుంచి రక్షణ కల్పించండి'

ప్రజాశక్తి - తాడేపల్లి

వైసిపి రౌడీల నుంచి తనకు రక్షణ కల్పించాలని తెనాలికి చెందిన విశ్రాంత రైల్వే డ్రైవర్ పిల్లి సుధారాణి బుధవారం నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వైసిపికి చెందిన కొందరు రౌడీలు తన గొంతుపై కత్తి పెట్టి ఇంటిని, పొలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. దుగ్గిరాల జెడ్‌పిటిసి దాసరి వీరయ్య అతని అనుచరులు ఈ దురాఘాతానికి పాల్పడ్డారని వాపోయారు. మంత్రికి పలువురు పలు సమస్యలపై విన్నవించారు. పింఛన్లు పునరుద్ధరించాలని, కొత్తవి మంజూరు చేయాలని పలువురు కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వచ్చిన అర్జీలను స్వీకరించిన లోకేష్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



ప్రజాశక్తి - తాడేపల్లి

కనకదుర్గ వారధిపై బుధవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతిచెందారు. మంగళగిరి ఎపిఎస్‌పి ఆరో బెటాలియన్‌కు చెందిన కె.తారకరామారావు (38) ద్విచక్ర వాహనంపై విజయవాడ నుంచి మంగళగిరి వైపు వస్తున్న క్రమంలో వారధిపై వెనుక వైపు నుంచి లారీ ఢీకొంది. తారకరామారావు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute Claim Petition No. 168 of 2021

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person.
... Disputant.
Versus
1. Mrs. **Shaik Khadeer Babu**
and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. Mrs. **Shaik Khadeer Babu,** S/o **Sk.Masthan Basha,** Occ: Business, R/o D.No. 22/8301, Dycus Road, Big Bazar, Nellore City, Nellore Dt.
Opp-2. Mr. **Peesa Appala Swamy,** S/o **Simhachalam,** Occ: Clerk Central Bank of India, Nandigama Branch, R/o D.No.5-6-59/6, Yangala Venkata Subbaiah, Street, R.R. Chicken Center, Lambadipeta, Vijayawada-5000003, Krishna Dist-520001.
Opp-3. Mr. **Kunda Malleswari,** S/o **Durga Rao,** Occ: Senior Asst. Dept. of Agriculture Monetering Vijayawada. R/o C/o. Pushpa Kumari, Flat No.201, 14-9-5/1, Majeeda Complex, Pension Line, Eluru, West Godavari Dist-534005.
Opp-4. Mr. **Kurapati Vara Prasad,** S/o **Immanuel,** Occ: Typist, Joint Director Social Welfare, Guntur. R/o D.No.126-7-858, Saraswathi School Road, Gorantla Village, Guntur Dist.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే30-08-2024దికి** వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు
అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
Debtor I.P. 36/ 2023

బిట్వీన్
Kaja Sambasiva Rao .... పిటీషనర్
ఎదిరి
Morla chenchu Rama Rao & others
... రెస్పాండెంట్స్

To,
R14 : Perru Nagamani D/o Srinivasa Rao, Brahmana Koduru Village, Ponnuru Mandal, Guntur District.
R15: Marturu Markendeyulu, S/o Chandraiah, Kornepadu Village, Vatti cherukuru Mandal, Guntur District.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది.2-9-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 2-9-2024

కె.వెంకటేశ్వరరావు,
పిటీషనర్ తరపు అడ్వకేటు, తెనాలి.
సెల్ నెం : 9849414350

పత్రికా ప్రకటన
జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ - వినుకొండ
ఓ.ఎస్ నెం:6/2011

బిట్వీన్
నన్నం చెన్నకేశవులు మరియు ఒకరు - వాదులు
వర్సెస్
రామినేని రామకోటయ్య మరియు ఇతరులు - ప్రతివాదులు

టు
1. కనపర్తి కుమారి భర్త: సుబ్రహ్మణ్యం, వితానగర్, తెనాలి పట్టణం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం నివాసం పశువుల ఆసుపత్రి దగ్గర, స్వీపర్స్ కాలనీ, వినుకొండ పట్టణం పల్నాడు జిల్లా (D8)
2. పాలడుగు నాగమణి భర్త: బాల కోటేశ్వరరావు(D9)
3. మల్లా బత్తిని శ్రీనివాసరావు @ శ్రీను తండ్రి: యాకోబు (D10)
4. సంఘాల రజిని, భర్త: రామారావు (D11)
5. కొండ అశ్విని భర్త: దుర్గారావు (D12)

పై అందరి ప్రస్తుత నివాసము హరిజన కాలనీ, పెద్ద కంచర్ల గ్రామం మరియు పోస్ట్ వినుకొండ మండలం, పల్నాడు జిల్లా

పై నెంబరు దావానందలి 8 నుండి 12 ప్రతి వాదులైన మీకు పలుమార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను దావా సమన్లను పంపియున్నప్పటికీ మీరు వాటిని ఉద్దేశపూర్వకంగానే తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తా పత్రిక ద్వారా మీకు దావా సమన్లను పంపమని పై నెంబరు దావాను ది.22/08/2024 నకు వాయిదాను వేసి యున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం 10:30 గం"లకు మీరు స్వయముగా గాని లేదు మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరు అయి పై కోర్టు వారి ఎదుట పై నెంబరు దావానందు మీకు గల అభ్యం తరములు కానీ, ఆక్షేపణలు కానీ రాతపూర్వకంగా తెలుపుకొనగలరు. లేని ఎడల పై నెంబరు దావా మీ పరోక్షమును తీర్మానించ బడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు తెలియజేయడమైనది.

"శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం "
వాయిదా తేదీ :22/08/2024 **ఇట్లు**

అనమనమూడి అజయ్ బాబు
మధిర సామ్రాజ్యం
అనమనమూడి దీక్ష చౌదరి
న్యాయవాదులు- వినుకొండ
సెల్ : 9440863275

పత్రికా ప్రకటన
జూనియర్ సివిల్ జడ్జి కోర్టు- వినుకొండ
ఐ.ఎ.నెం.765/2022, ఐ.ఎ.నెం.766/2022,
ఐ.ఎ.నెం.767/2022
ఓ.యస్ నెం. 151/2018

బిట్వీన్
సానాల పుల్లయ్య ...పిటీషనర్ / వాది
ఎదిరి
(లేటు) ఇంకొల్లు మహమ్మద్ ఖాశిం మరియు 8 ఇతరులు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు:
1.ఇంకొల్లు మస్తాన్‌వలి తండ్రి (లేటు) మహ్మద్ ఖాశిం **(ఆర్-3)**
కపటేశ్వర ఆలయం ప్రక్కన, మసీద్ బజారు, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా - 522647.
2.ఇంకొల్లు ఫరీద్ బీ భర్త కరీముల్లా, **(ఆర్-5)**
తండ్రి (లేటు) ఇంకొల్లు మహమ్మద్ ఖాశిం గర్రెవారి వీది, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా - 522 647.

పై నెంబరు దావాలోని ఐ.ఎ నెంబర్లలో రెస్పాండెంట్స్ /ప్రతివాదులు అయిన ఆర్.3, ఆర్.5 లకు శ్రీ జూనియర్ సివిల్ జడ్జికోర్టు, వినుకొండ వారు ఎన్నిపర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారా ప్రతివాదికి నోటీసులు జారీచేసిననూ ప్రతివాదులు ఆర్.3, ఆర్.5 లు నోటీసులు తీసుకొననీ కారణముచే శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 26-08-2024 న మీరు స్వయంగాను లేక మీ న్యాయవాది ద్వారాను పై కోర్టునకు హాజరు కావలెనని, లేనియెడల శ్రీకోర్టు వారు దావాను మీ పరోక్షముగా తీర్పుచెప్పగలరని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:- 26-08-2024

బత్తుల రమేష్,
ఎ.ఆజయ్‌బాబు,
న్యాయవాదులు, వినుకొండ.
సెల్.నెం. 9866408593, 9440863275

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా, మండల కేంద్రమైన అమరావతికి చెందిన షేక్ మిరాభి గారి భర్త ఖాసిం సాహెబ్‌కు చెందిన 70 సెంట్లు తాలూకు 758/2009 నెంబరు గల ఒరిజినల్ డాక్యుమెంట్లు 12-08-2024న అమరావతి లో జిరాక్స్ తీసుకొని పోవుచుండగా, మార్గమధ్యలో జారి పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌లో తెలియజేయగలరు.

ఇట్లు
షేక్ మిరాభి
సెల్ నెం : **9492918066**

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.11/2024

బిట్వీన్:
పోలూరు రాజేశ్వరి ..... వాది
మరియు
అన్నపరెడ్డి నాగి రెడ్డి ....ప్రతివాది

టు,
అన్నపరెడ్డి నాగి రెడ్డి, తండ్రి.సాంబి రెడ్డి, సాకిన్.డోర్ నెం.45/సి, ఫ్లాటు నెం.5బి, కె.ఆర్.విల్లాస్, సాయి బాబా రోడ్డు ఎక్స్ టెన్షన్, విష్ణు నగర్, కొరిటపాడు, గుంటూరు -7 అండ్ ఆల్సో హెచ్ నెం.1-71, పాతమల్లాయపాలెం (గ్రామం & పోస్ట్), ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:05-09-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:05-09-2024

బి.శివరామిరెడ్డి,
ఎం.బాల సుందరి,
వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు.

నోటీసు
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION): GUNTUR
I.A. No.158/2024 in O.S.No. 172 / 2018

Between:
Chennam Lakshmi Padmavathi
...Petitioner/Plaintiff
And
Oggu Srinivasa Rao & Others
...Respondents/Defendants

To,
R-2/D-2: Sk. Bude Saheb,S/o.Sk.Pakeer Saheb, R/o. Door No.4-16-555, 4th lane, Pottisriramulu Nagar, Guntur.
R-4/D-4: Modadugu Siva Rama Krishna,S/o.Not known to the plaintiff, C/o.Tirumalsetty Mohana Rao.
R-5/D-5:K.Brahma Naidu, S/o.Not known to the plaintiff,C/o.Tirumalsetty Mohana Rao.
R-6/D-6: Tirumalsetty Mohana Rao, S/o.Rangaiah, **R-4** to **R-6** are R/o.H.No.33-19-47, Old Guntur, Guntur.

పైనెంబరు దావాలోని ఐ.ఏ.158/2024 పిటీషన్‌లో రెస్పాం డెంట్లు/ప్రతివాదులు అయిన మీకు నోటీస్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్స్/ ప్రతివాదులు **ది.29-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారిఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

చాగంటి రఘురామి రెడ్డి, పిటీషనరు/ వాది తరపు న్యాయవాది,
7/4 అరండల్ పేట, గుంటూరు. సెల్ : 9848365050

నోటీసు
IN THE COURT OF THE II ADDL. DIST. JUDGE : GUNTUR
I.A. No.324/2020 AND A.S.No. 83 / 2020

Between:
Makala Koteswari (Died) & Others
...Petitioners/Appellants
And
Telaprolu Kasturi & Others ...Respondents

To,
R-1: Telaprolu Kasturi,W/o.T.Siva Rama Krishna (late), Retired Assistant Professor in Microbiology, GGH Medical College.
R-2: Telaprolu Jaya Sree,D/o.Rama Krishna (late).
R-3: Telaprolu Aruna Sree, D/o.Rama Krishna (late).
R-4: Telaprolu Usha Sree dio Rama Krishna (late),
R-5: Telaprolu Harinath Babu, S/o. T.Sambaiah (late), All are R/o. H.No 5-78-58, 6/2 Pandaripuram, Gunlur.
R-8: Telaprolu Appa Rao, S/o.Sambaiah (late), R/o. H.No: 22, 1st floor, Jalakanya Hotel, Allwyn Colony, Kukatpalli, Hyderabad.

పైనెంబరు అప్పీలు దావాలో ప్రతివాదులు మరియు సదరు దావాలోని ఐ.ఏ.324/2020 ఇన్ ఏ.యస్.నెం.83/2020 పిటీషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు నోటీస్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్స్ **ది.02-09-2024**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఏ.ఆర్. శ్రీనివాసమూర్తి,
పిటీషనర్లు/ అప్పిలెంట్స్ తరపు న్యాయవాది, కృష్ణనగర్, గుంటూరు.

Notice
IN THE COURT OF THE PRL.DIST.JUDGE:: GUNTUR
A.S.No.7 of 2019

Between:
Ambati Satya Narayana Prasad
...Appellant
And
Malineni Sivannarayana ...Respondent

To,
Malineni Sivannarayana, S/o.Siva Sankara Rao, R/o.D.No.11-86, Sri Venkateswara Colony, Gorantla, Guntur.

పై నెంబరు అప్పీలు దావాలో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 12-09-2024న ఉ.గం.10-30 ని.లకుమీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియ పర్చుడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది: 12-09-2024

జి.శాంత కుమార్,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
9వలైను అరండల్ పేట, గుంటూరు.

SUIT SUMMONS
IN THE COURT OF THE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No.278/2022

Between:
Suravarapu Srinivasa Reddy. .... Plaintiff
And
Chagarlamudi Venkata Narasamma and Another ..... Defendants

To,
D-1: Chagarlamudi Venkata Narasamma, W/o. Seshagiri Rao, R/o. D-No. 3-30-26, Rajendra Nagar, Guntur City.
D-2: Kolla Padmavathi, W/o. Giridhar, Employee in BSNL, R/o. D-No.3-30-27, Rajendra Nagar, Guntur City.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:25-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-09-2024

కోమటినేని శ్రీనివాసరావు,
వాది తరపు న్యాయవాది, గుంటూరు.
సెల్: 9912345699

Suit Summons
IN THE COURT OF THE XII ADDL.DIST CUM FAMILY COURT JUDGE :: GUN-TUR
O.S.No.100/2017

Between:
Metla Aruna Kumari ..... Plaintiff
And
Neppalli Naga Babji and 5 Others
....Defendants

To,
D-4: Moparthi Lakshmi, D/o. Late Nageswara Rao, R/o. D-No. 4-25 Thakkelapadu Village, Pedakakani Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలో 4వప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:26-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:26-09-2024

కిషోర్ పారా,
వాది తరపు న్యాయవాది, గుంటూరు.
సెల్: 9912345699

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1556/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Chilaka Satish Kumar. ..... Defendant

To.
Chilaka Satish Kumar, S/o.Prakasa Rao, R/o.#7-6-846/175(Old), 37-10-1158(New), 4 th line Gudisavasula Colony, Reddypalem, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:20-09-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:20-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

Notice
IN THE COURT OF THE PRL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No:514 / 2023

Between:
Pakanati Mariyamma and Others
... Petitioners
And
The Commissioner, Guntur Municipal corporation and Another.....Respondents

To,
R-2: S.Koteswara Rao, S/o.Abbulu, R/o. Door No.7-6-34,8/1 Rajiv Gandhi Nagar, Guntur, Guntur Dist. (Driver of Ashok Leyland lorry bearing No.AP 07 TB 1864)

పై నెంబరు O.P లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 2వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వార మీకు తెయజేయమని ది: 13-09-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వార గాని హజ్జరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీపరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 13-09-2024

తోట శ్రీనివాసరావు,
యం.శ్రీనివాస రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.



నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జివి ఆంజనేయులు

వినుకొండ నుండి మంగళగిరి ఎయిమ్స్‌కు బస్సు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ- మంగళగిరి ఎయిమ్స్‌కు నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను స్థానిక ఆర్టీసీ బస్ డిపోలో బుధవారం ఎమ్మెల్యే జివి ఆంజనేయులు ప్రారంభించారు. ఆర్టీసీ డిపోలో నూతన బస్సులు ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆర్టీసీ డిఎం నాయక్, యూని యన్ల నేతలు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ చంద్ర బాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో మంచి మంచి సంస్కరణ మొద లయ్యాయి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో బస్సులు నూతన బస్సులను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎయిమ్స్ ఆస్పత్రి ఉన్నంతగా అండగా నిలబడిం దని అన్నారు. దక్షిణ భారతదేశంలోనే నాణ్యమైన వైద్యం అందించడంలో మంగళగిరి ఎయిమ్స్ పేద ప్రజలకు కొం డంత అండగా నిలబడింది అన్నారు, ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లాలంటే గతంలో ఉన్న ఇబ్బందులకు ప్రజలకు గురయ్యారని బుధవారం వినుకొండ డిఎం, మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు. అనారోగ్యంతో బాధపడే వాళ్ళు పేదవారందరికీ మంచి వైద్యం కావాలంటే పది రూపాయల ఓపి తోటి వెళ్లి నాణ్యమైన వైద్యం చూపించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. రూరల్ లోని ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలకు మెరుగైన బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని డిఎంకి సందర్భంగా సూచించారు. చదువుకునే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా వారికి బస్సును ఏర్పాటు చేయడం అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ప్రయాణికులందరికీ ఎంతో మేలు జరుగు తుందని ఈ సందర్భంగా చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన యూబ్ ఖాన్ , పత్తి పూర్ణచంద్రరావు, సౌదాగర్ జానీ భాష, చికెన్ బాబు, బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సురేష్

నీటిశుద్ధి నాణ్యతపై అవగాహన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నీటిశుద్ధి నాణ్యతపై అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్తిపాడు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యా లయంలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. దీనికి విచ్చేసిన వాటర్ ఏటి సంస్థ గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ మానవ మనుగడకు నీరు ప్రముఖ్యమని, అందుచేత ప్రతిఒక్కరూ నీటి నాణ్యత, శుద్ధి చేసే విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామ నీటి పారిశుధ్య కమిటీలో సభ్యులుగా ఉన్న అంగన్ వాడి కార్యకర్తలు పంచాయతీల్లోని పిల్డ్‌టెస్టింగ్ కిట్ల ద్వారా నీటినాణ్యత ఎప్పటికపుడు పరిశీలించాలన్నారు.

హత్యాచారంపై సమగ్ర విచారణ జరిపించాలి

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన



నరసరావు పేటలో నిరసన తెలుపుతున్న వి.కృష్ణయ్య, డి.శివకుమారి, జి.మల్లీశ్వరి,ఎస్ ఆంజనేయ నాయక్,ఎ.గోపాలరావు తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోల్‌కతా ఆర్‌జికర్ ప్రభుత్వ వైద్య కళాశాల పీజీ వైద్య విద్యార్థినిపై దుండగులు జరిపిన హత్యాచారంపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేటలో బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బాధిత వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని నింది తులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. కృష్ణయ్య మాట్లాడుతూ ఆకాశంలో సగంగా ఉన్న మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇటు వంటి దాడులు ఘటనలు చూస్తుంటే భయపడే పరిస్థితి నెలకొందని అన్నారు. కోల్‌కతా ఘటనలో నిందితులకు నాయకత్వం వ్యవహరిస్తున్న మమతా బెనర్జీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లా డుతూ ఈ ఘటనలో కళాశాల ప్రిన్సిపల్ హస్తం ఉందని, ప్రిన్సిపాల్ డ్రగ్స్ మాఫియా, సెక్స్ రాకెట్ నడుపుతున్న విషయం ఆ అమ్మాయికి తెలిసి బయట పెడతానని అన్నందుకే గత రెండు నెలలుగా ఆమెను తీవ్ర ఇబ్బం దులకు గురి చేసిన విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించకపోతే వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా వైద్య విద్యార్థులు, వైద్యులను ఏకం చేసిన మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ గోపాల రావు మాట్లాడుతూ గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్క తాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమమని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అమానుషంగా అత్యాచారం జరిగిన తీరు, రోజురోజుకీ వెలుగులోకి వస్తున్న విషయాల దృష్ట్యా ఈ ఉదంతం దేశమంతటినీ కదిలించిందన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి ,ఆ రాష్ట్ర హోం మంత్రి అయిన మమత బెనర్జీ తన పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు, ఆస్పత్రులలో పని చేసే సిబ్బం దికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలను రూపకల్పన చేసి నాలుగేళ్లుగా పెండింగ్ లో ఉన్న సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నిరసన కార్య క్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, నాయకులు హనుమంతరావు, పిచ్చారావు, శ్రీనివాసరావు, హనుమంత రెడ్డి, వెంకటేశ్వర్లు, హరిపోతు రాజు, మహేష్, ఫాతిమా, ఆశా అంగన్వాడి, మహిళా నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలూ వ్యాపార మెలకువలు నేర్చుకోండి

నరసరావుపేటలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శిక్షణను ప్రారంభించిన జెసి సూరజ్ గనోరే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో నూతనంగా వ్యాపారం ప్రారంభించాలనుకున్న యువతీ యువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నరసరావుపేట లోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు, అంతర్జాతీయ కార్మిక సంస్థ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో , జనరేట్ యువర్ బిసినేస్ అనే ప్రోగ్రాం ద్వారా ఈ శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథి జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరె మాట్లాడుతూ ఏదైనా వ్యాపారం చేయాలంటే చాలా నైపుణ్యం అవసరమన్నారు. వ్యాపారం చేయదలచుకున్న అభ్యర్థులు అవసరమైన మెలకువలను పూర్తిగా నేర్చుకొని వ్యాపారాన్ని ప్రారంభించి ఉపాధి పొం దుతూ, మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించా లన్నారు. వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత నైపుణ్యా లను అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలు ఆవిష్కరించా లని అన్ని రంగాలలో రాణించాలన్నారు. నీటి నిజాయితీ క్రమశిక్షణతో మెలగాలని ప్రతి ఒక్కరితో మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. తమ కళాశాలలో విద్యతో ఉపాధి రంగాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి సంజీవరావు మాట్లాడుతూ ఔత్సాహిక వ్యాపారస్తులకు తమ వంతు సలహాలు సూచనలు అందజేస్తామన్నారు.కార్యక్రమంలో నాబార్డ్ డిప్యూటీ డైరెక్టర్ శరత్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,డైరెక్టర్ లు రామ కోటేశ్వరావు, రాజశేఖర్, ఐపీఓ ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ మరియు ఐఎల్ఓ ట్రైనర్ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే

నేరాల అడ్డుకట్టకు నైట్‌బీట్‌ను బలోపేతం చేయాలి

పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్‌లో పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తనిఖీ

ప్రజాశక్తి- పిడుగురాళ్ల



పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

పోలీసు స్టేషన్ తనిఖీలో భాగంగా బుధవారం పిడుగురాళ్లలోని పోలీస్ స్టేషన్‌ను పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, వివిధ క్రైమ్ రికా ర్డులను క్షుణ్ణం గా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యను అడిగి తెలుసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.అనంతరం పోలీస్ స్టేషన్ ప్రక్కనే ఉన్న ఓఎస్డీ ఆఫీసును పరిశీలించారు. పిడుగురాళ్లలో ట్రాఫిక్ క్రమ బద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసు కోవాలని. డ్రంకన్ డ్రైవ్,రోడ్డు భద్రతా నియమాలపై ప్రజ లకు అవ గాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలక్షన్ సమ యంలో నమోదైన కేసు లను, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. పోలీసు స్టేషన్ పరిధిలోనిస్కూల్స్ వద్ద , హాస్టల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంత మైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయా లని, దానికి గాను ప్రత్యేక టీమ్స్ పెట్టి గంజాయి అమ్ము తున్న తాగుతున్న వారిపై నిఘా ఉంచి అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా రాత్రి,పగలు బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ ద్వారా నేరాలు తగ్గుతాయని తెలిపారు. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపా లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అనం తరం ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని ఎస్పీ పరిశీలించారు. అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగ కుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి పోలీసులకు సూచించారు.


జూనియర్ డాక్టర్ల శిబిరంలో మద్దతుగా మాట్లాడుతున్న శ్రీనివాసరావు



తుళ్లూరులో రాజధాని మహిళా రైతుల నిరసన

కలకత్తా ఘటనపై కొనసాగిన నిరసన వెల్లువ

ప్రజాశక్తి-గుంటూరు

వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులను నిరసిస్తూ గుంటూరులో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అమరావతి రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం వద్ద మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అధికారులు, ఉద్యోగులు, ఏజంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ సి.హెచ్.మధుబాల మాట్లాడుతూ 'ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పని చేస్తున్నారన్నారు. యాజమాన్యాల ఒత్తిడి వల్ల రాత్రి వేళల్లో కూడా మహిళలు పని చేయాలని చట్టాలు తెచ్చారన్నారు. కానీ వారి రక్షణకు ఎటువంటి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవట్లేదన్నారు. చట్టాలను అమలు చేస్తున్న తీరు అత్యంత ఘోరంగా ఉందని, కార్మిక మంత్రిత్వ శాఖ వైఖరి నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జి.డి.ఎస్.వి. వాణీకుమారి, టి.అనసూయారాణి, ఎమ్.ఎస్.ఎల్.వి భార్గవి, జి.కామేశ్వరి, డి.సుమ, అరవింద, ఆర్.వి.ఎస్. శ్రీనివాస్, డి. సైదులు, ఐ.వెంకట్రావు పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్లకు ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ మద్దతు

కలకత్తా ఆర్జికార్ మెడికల్ కాలేజి పీజీ విద్యార్థినిపై జరిగిన అమానుష ఘటనకు నిరసనగా జిజిహెచ్ వద్ద ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లకు బుధవారం ఏపీ ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు మద్దతు తెలిపారు. అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ హాజరై అసోసియేషన్ యొక్క సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయంలో పని చేస్తున్న జూనియర్ డాక్టర్లకు, స్టాఫ్ నరుసులకు రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరారు. కలకత్తా సంఘటనలో అసలైన నిందితులను పట్టుకొని తగిన శిక్ష విధించే వరకు పోరాటం కొనసాగించాలని, దానికి ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ మద్దతు ఉంటుందని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కెవిన్ సుకుమార్, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, నగర అధ్యక్షులు ఎస్‌పిఎస్.సూరి, కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, గాబ్రియల్, మహిళా విభాగం చైర్‌పర్సన్ ఎం.రాధారాణి పాల్గొన్నారు.





తాడేపల్లి, కొల్లిపరలో నిరసనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు కార్యాలయం నుంచి ప్రకాష్‌నగర్ సెంటర్ వరకు జరిగిన ఈ ప్రదర్శనలో నిందితు లను కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు మాట్లా డుతూ బెంగాల్ సిఎం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు కొందరు ప్రయత్నించడాన్ని తప్పుబట్టారు. ఆశ వర్కర్లు కె.లక్ష్మి, రేణుక, బుజ్జి, అంగన్‌వాడీలు సుజాత, కిరణ్మయి, హేమలత, తంబిరాణి, అనూష, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, సుశీల, నవనీతం, సూరి, యొహోషువా, నాగమణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులు, మహిళా రైతులు, రైతు కూలీలు కొవ్వొత్తులతో తుళ్లూరులో నిరసన ప్రదర్శన చేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో అమరావతి బహుజన పరిరక్షణ సమితి, రైతు జెఎసి నాయకులు పోతుల బాలకోటయ్య, కాటా అప్పారావు, జె.కిరణ్ కుమార్, కామినేని గోవిందమ్మ, అరుంధతి, జి.శేషు కుమారి, జెట్టి రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి కోట చంద్రశేఖర్, అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నిర్మల, జ్యోతి, సునీత, విజయ, బసవయ్య, లక్ష్మి, దీప్తి, హాసిని, రాములమ్మ, సంతోష్ కుమారి పాల్గొన్నారు.


మంత్రి సవితకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

మంత్రి సవితకు రజక వృత్తిదారుల సంఘం వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా రజకుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రజక అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్‌కు విధివిధానాలు రూపొందించి, బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ ఇస్త్రీ చేస్తున్న రజకు వృత్తిదారులకు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 200 యూనిట్లు ఉచిత కరెంటు వెంటనే మంజూరు చేయాలని, వృత్తిదారులకు పట్టణ కేంద్రాల్లో అధునాతనమైన యంత్రాలతో మోడ్రన్ ధోబి ఘాట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో నేటికీ రజకులపై సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, సాంఘిక గ్రామ బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని, నివారణకు ప్రభుత్వం వెంటనే రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి బీసీ తరగతుల వారికి రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని, 50 ఏళ్ల నిండిన ప్రతి వృత్తిదారునికి వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తామని, ఆదరణ పథకం ద్వారా ప్రతి వృత్తి దారునికి పరికరాలు అందిస్తామని ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి వి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.సుబ్బారావు, డి.శ్రీనివాసరావు, ఎన్.నాగేశ్వరరావు మంగళగిరి- తాడేపల్లి నగర గౌరవాధ్యక్షులు ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యులు బూడాన్ సాహెబ్ మృతి



ప్రజాశక్తి - తెనాలి : పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు బూడాన్ సాహెబ్ (84) బుధవారం మృతి చెందారు. వైద్యునిగా తెనాలి, రేపల్లె, మంగళగిరి ప్రాంత ప్రజలకు ఆయన సుపరిచితులు. ప్రభుత్వ వైద్యునిగా ఉద్యోగ విరమణ అనంతరం పట్టణంలోని మఫత్ లాల్ షోరూమ్ వెనుక సొంత హాస్పిటల్ ఏర్పాటుతో వైద్యసేవలు అందించారు. పేదల వైద్యునిగా ఆయనకు పేరుంది. భౌతికకాయాన్ని పలువురు వైద్యులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారుడు అల్తాఫ్ హుస్సేన్, కోడలూ వైద్యులే.

కమిషనర్‌కు మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పులి శ్రీనివాసులును ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.



కార్మికులు నగరాభివృద్ధికి కృషి చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి జిఎంసి నుండి అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ నాయకులు కారసాల శౌరమ్మ, సామ్రాజ్యం, భూలక్ష్మి, కె.మరియదాసు, జి.శ్రీనివాసరావు, షేక్ రెహమాన్, గర్నెపూడి ప్రసాదరావు తదితరులున్నారు.


జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను అభినందిస్తున్న అసోసియేషన్ నాయకులు

జెడ్పీ ఛైర్‌పర్సన్‌కు పెన్షనర్స్ అసోసియేషన్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినాను మర్యాద పూర్వకంగా కలిశారు. దేశరాజధాని ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవాలకు మన రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి అరుదైన గౌరవం లభించిన ఏకైక జెడ్పీఛైర్ పర్సన్ క్రిస్టినాను సన్మానించారు. అసోసియేషన్ సెక్రెటరీ పి.నాగరాజు మాట్లాడుతూ గడచిన రెండేళ్లలో ఛైర్‌పర్సన్ క్రిస్టినా నైట్‌వాచ్మెన్ అపాయింట్మెంట్ విషయంలో, జెడ్పీ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి అందిస్తూ ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నరసింహమూర్తి శ్రీనివాస రావు, రాంబాబు, ఎం.ఎస్.నాగేంద్ర, జి.రామకృష్ణ పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న కెఎల్‌పి విద్యార్థులు

క్విజ్ పోటీల్లో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఇన్‌టాక్ నేషనల్ హెరిటేజ్ వారు స్థానిక భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. కెఎల్‌పి విద్యార్థులు పి.రిషి సాత్విక, జె.సాత్విక్‌వర్మను జ్ఞాపిక, రూ.వెయ్యి నగదు ప్రోత్సాహంకంతో సత్కరించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయటానికి ఒక పీరియడ్ కరిక్యులమ్‌లో క్విజ్‌ను జత చేసి విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి చిన్న తరగతుల నుండే క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఇన్‌ఛార్జి వీసితో స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది భేటీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావును యునివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి, సిబ్బంది బుధవారం కలిశారు. వర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ పై జరుగుతున్న కార్యక్రమాలను యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్కే మహమ్మద్ రఫీ, స్కిల్ కాలేజీ కో-ఆర్డినేటర్ జివిఎస్.సాయికుమార్, స్కిల్ కాలేజీ వార్డెన్ ఎన్.కృపానందం వివరించారు. ముఖ్యంగా కాస్కేడింగ్ స్కిల్, ఎకో సిస్టం, స్కిల్ హిబ్స్, స్కిల్ కాలేజి, స్కిల్ యూనివర్సిటీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెస్తున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమాలు గురించి వివరించారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధి కోసం తగిన సహకారం అందిస్తామని వీసీ చెప్పారు.





లంచం అడిగిన విఆర్ఓపై చర్యలు తీసుకోండి

సుగాలి మహిళకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - మాచర్ల

డికె పట్టాను ఆన్‌లైన్ చేసేందుకు రూ10వేలు లంచం అడిగిన విఆర్ఓ భాస్కర్‌పై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం ప్రసాద్ విలేఖరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని చింతలతండాకు చెందిన ఒంటరి మహిళ రమావత్ మంగికి సాగుచేస్తున్న ప్రభుత్వ భూమికి ఉందన్నారు.. దీనికి గతంలో పనిచేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ డికె పట్టా అందజేశారని తెలిపారు. సదరు పట్టాను విఆర్ఓ భాస్కర్ తీసుకొని రిజిస్టర్‌లో నమోదు, ఆన్‌లైన్ చేస్తామని పట్టాను తీసుకున్నట్లు చెప్పారు. అయితే ఇప్పటివరకు ఆన్‌లైన్ చేయకుండా రూ.10వేలు ఇస్తే ఆన్ లైన్ చేస్తానని లంచం డిమాండ్ చేస్తూ ఒంటరి మహిళ అయిన మంగిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. లంచం డిమాండ్ చేసిన భాస్కర్ పనితీరుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి అప్పటి కలెక్టర్ అందజేసిన డికె పట్టాను వాపస్ ఇచ్చి, సదరు పట్టాలోని వివరాల ప్రకారం ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ అంశంపై విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని డిటి శ్రీనివాసరావు తెలిపారు.



దూరవిద్య పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

పదోతరగతి, ఇంటర్ దూరవిద్య పోస్టర్‌ను పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి 2 తాడిశెట్టి సత్యనారాయణ, పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ, తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తన్నీరు శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు దూర విద్యపై అవగాహన కల్పించారు. చదువు మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్ సిస్టం ద్వారా పరీక్షకు హాజరు కావచ్చన్నారు. వీటిల్లో ఉత్తీర్ణత చెందినవారు ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగాలకైనా అర్హత కలిగి ఉంటారన్నారు. ఆయా తరగతులకు ఆగస్టు 27వ తేదీ లోపు ఫీజు చెల్లించాలని తెలిపారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ప్రజాశక్తి - నాదెండ్ల

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వుల హాస్పత్రిలో బుధవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. దీనిని నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా పశుసంవర్ధక అధికారి కె.కాంతారావు, డిప్యూటీ డైరెక్టర్, పి.రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కళావతి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌డాక్టర్ బివి.శ్రీలక్ష్మి, వెటర్నరీ సిబంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

ప్రభుత్వ కార్యాలయాలకు భద్రతేది?

సరైన వైరింగ్ లేక కాల్చుకొస్తున్న విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లు
ప్రమాదపు అంచున ప్రజల ఆస్తుల దస్త్రా లు
పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట మండల స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన వైరింగ్ లేక షార్ట్‌సర్క్యూట్ ఘటనలు జరిగినా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. మండల స్థాయిలో సుమారు 35 ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. నిధుల కొరతతో ఇతర ప్రభుత్వ కార్యాలయలు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు 60, 70 సంవత్సరాలవుతన్నా మరికొన్ని పాతకాలం నుండి పురాతన భవణాల్లోనే అద్దెకు ఉంటున్నాయి. వాటిల్లో విద్యుత్ వైర్లు, స్విచ్చులు, మీటర్లు అప్పటి కాలంనాటి పాతవే ఉన్నాయి. వాటిలో తహశీల్దార్ కార్యాలయం ఒకటి. రాష్ట్రంలో అనేక ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల్లో దస్త్రాలు తగలబడి పోవటం, విద్యుత్ షార్టు సర్క్యూట్లు, దొంగతనాలు లాంటి సంఘటనలు కనిపిస్తున్నాయి. ఇన్ని జరుగుతున్న చిలకలూరిపేట తహశీల్దార్ కార్యాలయాల్లో దస్తాలు, కంప్యూటర్స్‌లోని సమాచారం లాంటి పలు ముఖ్య విషయాలలో అజాగ్రత్త వహిస్తూన్నారు. ఈ కార్యాలయంలో విద్యుత్ సరఫరాలకు సంబంధించిన విషయాల్లోనూ జాగ్రత్తలు తీసుకున్నట్లు కనిపించడం లేదు. ప్రస్తుతం పాత వైరింగ్‌తో అప్పుడప్పుడు వైర్లు కాలిపోతున్నాయి. ఈ కార్యాలయానికి ఎప్పుడో సుమారుగా 45 సంవత్సరాలకు ముందు విద్యుత్ సౌకర్యం కల్పించారు. వైరింగ్ పాతది కావటంతో అప్పుడప్పుడు ఆ వైర్లె తగలబడి పోతున్నాయి. పొరబాటున విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ చోటుచేసుకుంటే ముఖ్యంగా యడవల్లి, మురికిపూడి, వేలూరు, కుక్కపల్లివారిపాలెం మండలపరిధిలో గల పలు గ్రామాలకు, పలు భూవివాదాలుకు సంబంధించిన పత్రాలు, ఇతర పట్టాలు, విలువైనదస్త్రాలు అగ్నిఆహుతి అవుతాయి. గతంలో ఎంపిడిఓ కార్యాలయంపై అంతస్థులు షార్ట్ సర్క్యూట్ వల్ల ముఖ్యపత్రాలు తగలబడి పోయాయి. సబ్ రిజిస్టార్ కార్యాలయంలోనూ వర్షపు నీళ్లు వచ్చి విద్యుత్ ప్రధాన శాఖ కార్యాలయాలకు స్లాబులు క్రాకు లిచ్చాయి. సబ్ ట్రెజరరీ కార్యాలయంలో నేలను పందికొక్కులు తవ్వి గుంతలు ఏర్పడితే అధికారి తాత్కాలికంగా రిపేర్లు చేయించారు. ఏపీఎస్‌ఆర్టీసీ కార్యాలయంలో ఏకంగా పాములు కాపురాలు చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు నాయకులు పాత కార్యాలయాలను, విద్యుత్తు వైర్లు పరిస్థితిని పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎంఆర్ఓ రికార్డు రూమ్‌లో చిందరవందరగా విద్యుత్‌తీగలు

ప్రభుత్వ ఆస్తులను కాపాడండి

ప్రభుత్వ ఆస్తులకు భద్రత కల్పించి కాపాడాలని సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం.రాధాకష్ణ కోరారు. ప్రజలకు సంబంధించిన సంపూర్ణ సమాచారం, పత్రాలు భద్ర పరచి సురక్షితంగా ఉంచాల్సిన కార్యాలయాలు శిధిలావస్థకు చేరుకున్నా పట్టించుకోకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలకు భద్రత కల్పించే మరమ్మతులను చేపట్టాలని నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు స్పష్టం చేశారు. ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు చొరవతో 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి రాష్ట్రానికి రూ. 1,452 కోట్లు కేటయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో గ్రామాలకు నిధులు ఇవ్వకుండా గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో గత ఐదేళ్ల పాలనలో మౌలిక వసతులు కరువైనట్లు పేర్కొన్నారు. జగన్ పాలనలో ఆ పార్టీ నేతలు భూదందాలు, దాడులు, దౌర్జన్యాలతో పాలన చేశారని వివరించారు. నిర్మాణాత్మకమైన అభివృద్ధి రాష్ట్రంలో జరగనప్పటికి అప్పుల కుప్పలు మాత్రం మిగిల్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. తమ పార్టీ చట్ట ప్రకారం అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై మాత్రమే చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకు చట్ట పరిధిలో సమాధానం చెప్పకుండా మీడియా ముందర రాద్ధాంతం చేయటం అనవసరమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో సంపద సృష్టించటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటం తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎవరిపైనా కక్షసాధింపు చర్యలుండవన్నారు. అహర్నిశలు మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఎల్‌ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం పరిధిలో గతం కంటే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు.

క్రీడా పరికరాలు పంపిణీ

పెదకూరపాడ: మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకూరపాడు హైస్కూల్‌కి ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ కుమారులు సిద్ధార్థ, అర్జున్ చేతుల మీదగా 02క్రికెట్ బ్యాట్స్, బాల్స్, స్టంపులు బుధవారం పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల మాగులూరి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు సమాజానికి ప్రయోజనకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాగులూరి కష్ణారావు, కిరణ్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, మురళీధర్, రాధాకష్ణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జీవిత నైపుణ్యాలపై అవగాహనా సదస్సు



ప్రజాశక్తి - క్రోసూరు

గుడ్‌షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దొడ్లేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జీవిత నైపుణలపై అవగాహనాసదస్సు ఏర్పాటు చేశారు. సంస్థ కార్యకర్త లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా బచ్పన్‌బచావో స్టేట్‌కోఆర్డినేటర్ తిరుపతిరావు విచ్చేసి మాట్లాడుతూ పిల్లలకి జీవిత నైపుణ్యాలు తప్పకుండా అవసరమన్నారు. మంచి కమ్యూనికేషన్ ఉంటే బంగారుభవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ సెల్ఫ్‌అవేర్నెస్ తన బలాలు, బలహీనతలు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతిఒక్కరూ సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఉండాలన్నారు. ప్రతివిద్యార్థీ తమ తల్లిదండ్రుల దృష్టిలో పెట్టుకొని ఏ పొజిషన్లో ఉన్నాం, ఎలా చదువుతున్నాం, ఎలా ముందుకెళ్లాలి అని ఆలోచన చేయాలన్నారు. గుడ్ షెఫర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నరాశి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నిర్ణయం తీసుకునే(డిసీజన్ మేకింగ్) అధికారం కలిగి ఉండాలన్నారు. జీవితంలో 'మనం ఏం చదవాలి, ఎలా బతకాలి, ఎలాంటి జాబు కావాలి' అని అంచనాలు వేసుకోవాలన్నారు. కౌమార దశలో పిల్లలు అట్రాక్షన్‌కు గురై వాళ్ళ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, కావున ప్రతివిద్యార్థినీ టీచర్స్, తల్లిదండ్రులు చెప్పే విషయాలను విని భవిష్యత్తుని కాపాడుకోవాలన్నారు. ప్రధానో ఉపాధ్యాయురాలు పద్మలత మాట్లాడుతూ గుడ్‌షెఫర్డ్ సంస్థ వారు విద్యార్థులకు మంచి జీవిత నైపుణ్యాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ట్రైనింగులు తీసుకొని భవిష్యత్తులో మంచి పొజిషన్లో ఉండాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది బాబు పవన్ కుమార్ విద్యార్థినీలు పాల్గొన్నారు.



ఎంపిడివో సరోజనీదేవికి సన్మానం

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న మాచర్ల మండల ఎంపిడివో సరోజనిదేవిని మాచర్ల వాసవి క్లబ్ సభ్యులు బుధవారం సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాసవి క్లబ్ సభ్యులు ఎంపిడివో సరోజనిదేవిని సన్మానించి, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పుస్తకాన్ని బహుకరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఓరుగంటి చెన్నకేశవరావు, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ, వాసవీ వద్ధాశ్రమ అధ్యక్షులు పోలిశెట్టి పిచ్చయ్య, గంగిశెట్టి రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర ఉత్పత్తులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు ప్రకతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు సాధించాలని ప్రకతి వ్యవసాయం జిల్లా యాంకర్ రామచంద్రం అన్నారు. పట్టణంలోని మున్సిపల్ అతిథిగృహంలో బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులకు మరియు మండల వ్యవసాయ అధికారులకు ప్రకతి వ్యవసాయంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రామచంద్రం మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయంలో ప్రిమాన్ సూన్ డ్రైషోయింగ్ 30రకాల విత్తనాలతో మొదలుపెట్టి బీజామతం, ఘన జీవామతం 400కేజీ లు వేసి , రాజీలేని సూత్రాలు ఎల్లో స్థిక్కి పెల్ట్స్, పిరమాన్ ట్రాప్స్, అజోలా గురించి వివరించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ప్రి మాన్ సూన్ డ్రై సోయింగ్ 42,312 ఏ గ్రేడ్ మోడల్స్ 366, నిరంతరం ఆదాయం వచ్చే మోడల్ 12 మందితో వేయించారన్నారు. ప్రకతి వ్యవసాయంలో ఆహారం, ఆరోగ్యం విభాగం ద్వారా ప్రభుత్వ సంస్థల్లో న్యూట్రి గార్డెన్స్, ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులను మహిళా సంఘాలకు అందుబాటులో ఉంచడం, పోషక బడులు నిర్వహించి మంచి ఆహారపు అలవాట్లు నేర్పించడం, పెరటి కోళ్ల మరియు పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి సోమవారం జిల్లా స్థాయి,మండల స్థాయి లో స్టాల్స్ లో పెట్టి అందరికీ ఉత్పత్తులు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో డిడి ఏ.శివకుమారి, డిఆర్ సి.రవి కుమార్ ఎడిఎ, అడిష నల్ జిల్లా ప్రోజెక్ట్ మేనేజర్ ప్రేమ్ రాజ్, ఏడిఏలు, ఎంఏఓలు, ప్రకతివ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బడుల్లోకి మందుబాబులు రాకుండా గస్తీ

తుళ్లూరులోని కెవిఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో కలెక్టర్ నాగలక్ష్మి తనిఖీ



ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నందున వారికి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలసి ఆమె తనిఖీ చేశారు. మొదటగా ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమం క్రింద నిర్మిస్తున్న కెమిస్ట్రీ ల్యాబ్ ను,చదును చేస్తున్న ఆట స్థలాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి వారికి అందిస్తున్న విద్యాబోధనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్‌లోని పదవ తరగతి గదిలో విద్యార్థినీవిద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు సబ్జెక్టులపై వున్న అవగాహనను ఈ సందర్భంగా పరీక్షించారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా వుందని,ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి వున్నారో వాటిని గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రత్యేక శిక్షణ అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అందరూ స్వీకరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమం కింద జిల్లాలో మొదటి విడతలో 21 పాఠశాలలు, రెండవ విడతలో నాలుగు పాఠశాలలు ఎంపికైనట్లు చెప్పారు. ఇందులో భాగంగానే తుళ్ళూరు లోని కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడా పియంశ్రీ కింద సెలెక్ట్ అయిందన్నారు. వీటిలో అన్ని హై స్కూల్స్ కాకుండా కొన్ని ప్రైమరీ స్కూల్స్ కూడా వున్నాయన్నారు. ఈ స్కూల్స్ లో ఎక్కువగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా పిల్లలకు తమ నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ల్యాబ్స్, జియాలజీ, సైన్స్ ల్యాబ్ లు, కెమిస్ట్రీ ల్యాబ్, ఇంటిగ్రిటీ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ల్యాబ్ లు అభివృద్ధి చేస్తారన్నారు. హైస్కూల్ సి ఆర్ డి ఏ నుండి ఒక స్మార్ట్ స్కూల్ ప్రాజెక్ట్‌గా సెలెక్ట్ అయినట్లు చెప్పారు. హై స్కూల్ లో సిబిఎస్ ఈ సిలబస్ ఉందని, ఈ స్కూల్ టీచర్స్ కు సమ్మర్ హాలిడేస్ లో డైట్ సెంటర్ లో సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహాయం చేస్తామని ముందుకు రావడం అభినందనీయమన్నారు. వీరి ద్వారా స్పెషల్ క్లాసులు నిర్వహించి, విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారి మార్కుల ఆధారంగా వారికి నగదు పారితోషికాలు అందిస్తే బాగుంటుందన్నారు. నిధులు విడుదల కాగానే పియంశ్రీ ద్వారా యాక్టివిటీస్ ను ఒక సంవత్సరంలో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. పాఠశాల మధ్యాహ్న భోజనం మెనూలో వారంలో లెమన్ రైస్, పులిహోరా అందిస్తున్నామని, వారంలో ఒక్క రోజు మెనూ మార్చుకోవడానికి లోకల్‌గా పేరెంట్స్ కమిటీ, ఏజెన్సీ లకు అవకాశం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, జిల్లా బీసీ సం క్షేమ శాఖాధికారి దుర్గాబాయి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు, మండల విద్యాధికారులు రాజశేఖర్, అబ్దుల్ సుభాని పాల్గొన్నారు.

పాఠశాల భద్రతకు చర్యలు తీసుకోండి

పాఠశాల లోకి మందుబాబులు రాకుండా పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సూచించారు. స్థానిక కె వి ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఆమె తనిఖీలు చేశారు. కొంతమంది బయటి వ్యక్తులు మద్యం సేవించి పాఠశాల వద్దకు వచ్చి ఇబ్బందికర పరిస్థితులు కల్పిస్తున్నారన్న విషయం కలెక్టర్ దృష్టికి వచ్చింది.దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ, మద్యం సేవించి పాఠశాలలోకి వచ్చే వారిని గుర్తించేందుకు పోలీసులు గస్తీ చేపట్టాలని సూచించారు. మహిళా పోలీసుల సేవలను వినియోగించుకోవాలన్నారు. సిఆర్‌డిఎ అధికారుల సహకారం తీసుకోవాలని, విద్యార్థుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.

గుంటూరు జిల్లా మాజీ డిసిసి కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ మృతి



ప్రజాశక్తి - పొన్నూరు

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత, ఉమ్మడి రాష్ట్రం మాజీ ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆల్ హజ్ షేక్ అబ్దుల్ జలీల్(86) బుధవారం పొన్నూరు పట్టణంలోని ఆయన నివాస గహంలో గుండెపోటుతో ఆకస్మికంగా కన్ను మూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్రం మున్సిపల్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా, ఉమ్మడి గుంటూరు జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, పొన్నూరులోని చాందనిచౌక్ మసీదు కమిటీ అధ్యక్షునిగా పని చేశారు. అంజుమన్ కమిటీ అధ్యక్షునిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. అబ్దుల్ జలీల్ స్వగహాన్ని సందర్శించి న పలు పార్టీల నాయకులు ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అబ్దుల్ జలీల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో పట్టణ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంకా మల్లికార్జున రావు, కార్యదర్శి అలీషా గౌస్, సభ్యులు, చౌక్ మసీద్ కమిటీ అధ్యక్షులు అల్హాజ్ బాబు సాహెబ్, కార్యదర్శి షేక్ కరీముల్లా, ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ రఫీ, షేక్. నాజర్స, రాజధాని డెవలపర్స్ షేక్ ఖయ్యూమ్ సభ్యులు, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్క రవీంద్రనాథ్ పరామర్శించారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో బుధవారం చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ గవర్నర్ నేమాని ఉదయ సుధీర్ పిలాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 22 మందికి తోపుడు బండ్లు పంపిణీ అభినందనీయమని ఆయన అన్నారు.

ఎస్సీ వర్గీకరణపై 'సుప్రీం'తీర్పుపై నిరసన

ప్రజాశక్తి -పొన్నూరు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేయాలని, లేనిపక్షంలో మరో స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలుకుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ బుధవారం దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా మాల సంఘాల ఆధ్వర్యంలో పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు బైఠాయించి రాస్తారోకో, బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఉదయం నుండి సాయం త్రం వరకు రాస్తా రోకో,బంద్ నిర్వహించారు. మల్లెల వెంకట్రావు విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుపై అభి శంసన తీర్మానం చేసి దానిని తీసివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ హక్కులు, రిజర్వేషన్లు, క్రీమిలేయర్ పేరుతో రాజ్యాంగ ఫలాలు అందనీయకుండా పన్నాగం పన్నారని దుయ్యబట్టారు. మాదిగలకు తమిళ నాడు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక రిజర్వేషన్లు ఐదు శాతం అదనంగా ఎపిలో కూడా అమలు చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, లేకపోతే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. మాల మహానాడు జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు పొందుగల చైతన్య మాట్లా డుతూ భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే రాష్ట్రంలోని ఎమ్మె ల్యేలను నిలువరిస్తామని, ఉద్యమాలను మరింతగా తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

ప్రజాశక్తి - మంగళగిరి: మాల మహానాడు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది, గుర్రం రామారావు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బస్సులను నిలిపివేశారు. గౌతమ బుద్ధా రోడ్డు వెంబడి వెళ్తున్న కాలేజీ బస్సులను నిలిపివేశారు.

ప్రజాశక్తి-ఎఎన్‌యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛందంగా క్లాసులు బహిష్క రించి భారత బంద్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఎస్ఎఫ్ ప్రెసిడెంట్ రత్నసాగర్, ఎన్డీఎస్ఎఫ్ సెక్రటరీ గణేష్ మాట్లా డారు.

ప్రజాశక్తి-ప్రత్తిపాడు: ప్రత్తిపాడు మండలం కేంద్రం లోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్: ఎస్సి, ఎస్టి వ్యతిరేక వర్గీకరణ జెఎసి తెనాలి ఆధ్వర్యంలో జరిగిన బంద్ లో నియోజవర్గ వ్యాప్తంగా పలు దళిత సంఘాలు పాల్గొన్నాయి. ఐతానగర్ అంబేద్కర్ కూడ లిలో జెఎసి నాయకులు పిల్లి విద్యాసాగర్, గెడ్డటి సుందర్ సునీల్, కారుమంచి రవి కుమార్, యండ్రపాటి అశోక్ కుమార్, బి ప్రదీన్, కారుమంచి సునీల్ తదితరులు ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిటికు వినతి పత్రం అందజేశారు. అనంతరం అంబేద్కరైట్ వై.అశోక్ మాట్లాడారు. బంద్‌లో తెనాలి డివిజన్ మాల సంఘాల జెఎసి అక్కిదాసు కిరణ్ పాల్గొన్నారు.



పొన్నూరులోని ఐలాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, తదితరులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట: తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆర్టీసీ బస్టాండి నుండి బస్సుల రాకపోకలను నాయకులు అడ్డు కున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన పోలీ సులు బస్సులను అనుమతించాలని సంఘ నాయకులతో చర్చలు జరిపారు. దీంతో ఉదయం తొమ్మిది గంటల బస్సులు రోడ్డుపైకి వచ్చాయి. ఆయా ప్రవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించాయి. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి - ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరులో తహసిల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ పాఠశాలలు, పోలీస్ స్టేషన్ వద్ద జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.



డ్రెయిన్లలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లో బుధవారం డ్రెయిన్లలో పూడికతీత పనులు నిర్వహించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంటిఎంసి శానిటేషన్ విభాగం అధికారులు ఆదేశించారు. వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో కాలువల్లో త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న శేఖర్ బాబు

బాలల పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మంగళగిరి

నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్ లోని ది మంగళగిరి మినీ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ సిబ్బంది కి బాలల పరిరక్షణ పై అవగాహనా కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి.శేఖర్ బాబు మాట్లాడుతూ 18 ఏళ్లలోపు ఉన్న వారంతా బాలలే అని వారికి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కు అని అన్ని రకాల హక్కులు వున్నాయి అని అన్నారు. అదేవిధంగా మగవారికి 21 సం లు ఆడవారికి 18 సం నిండినతరువాత మాత్రమే వివాహాలు చేయాలనీ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ది మంగళగిరి మినీ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పి.కోటేశ్వరరావు, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్, బి రమేష్, ది మంగళగిరి మినీ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.



తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఉదయ్ పిలాని

సీకే గరల్స్ హైస్కూల్‌కు తాగునీటి ప్లాంట్

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక సీకే గరల్స్ హైస్కూల్ విద్యార్థినుల కోసం రూ.2.50 లక్షలతో తాగునీటి ప్లాంట్‌ను రోటరీ క్లబ్ ఏర్పాటు చేయగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ నామినీ (2026-27) ఉదయ్ పిలాని బుధవారం ప్రారంభించారు. ఎ.రత్నప్రభాకర్, అనిల్ చక్రవర్తి ఇసునూరు, సీకే గరల్స్ హైస్కూల్ ప్రెసిడెంట్ సిహెచ్.కల్యాణ్ కుమార్, సెక్రటరీ వి.వినయ్ కుమార్, యు.తనూజ, మంగళగిరి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరావు, సెక్రటరీ ఎ.మురళీమోహన్, ట్రెజరర్ వి.శ్రీనివాసరావు, ఎం.వంశీకృష్ణ, కె.సుందరయ్య పాల్గొన్నారు.



అందుకున్న పురస్కారాలతో వివిఐటి అధ్యాపకులు

జేఎన్టీయూకే పురస్కారాల్లో మెరిసిన వివిఐటి

ప్రజాశక్తి-తెనాలి

జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి కాకినాడ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్సిటీ నిర్వహించిన వేడుకల్లో భాగంగా అనుబంధ కళాశాలల అధ్యాపకులకు పురస్కారాలు అందించింది. పురస్కారాల్లో పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు బెస్ట్ పెర్ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్, సీనియర్ ప్రిన్సిపల్‌తో పాటు ఉత్తమ అధ్యాపక పురస్కారాలు లభించాయి. పురస్కారాలు అందుకున్న ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, అధ్యాపకుల్లో డాక్టర్ కె.గిరిబాబు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీనివాసరావు ఉన్నారని ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ వేడులలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి ఛైర్మన్ కె.రామ్మోహనరావు, జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి వీసీ కె.వి.ఎస్.జి మురళీకృష్ణ నుండి పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. సాంకేతిక విద్యారంగంలో అనతికాలంలో ప్రతిభ కనబరిచినందుకుగాను కళాశాలకు బెస్ట్ పెర్ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్, సుధీర్ఘకాలం ప్రిన్సిపల్‌గా సేవలందిచినందుకుగాను సీనియర్ ప్రిన్సిపల్ ఆవార్డులతో పాటు ఉత్తమ అధ్యాపకులుగా గిరిబాబు, శ్రీనివాసరావు ఎంపిక కావడంతో నాలుగు అవార్డులను వివిఐటి అందుకోవటం గర్వంగా ఉందన్నారు. అనంతరం పురస్కారాలను పొందిన అధ్యాపకులను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సెక్రటరీ ఎస్.బదరీ ప్రసాద్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ అభినందించారు.

అర్హతున్న ప్రతి వితంతువుకూ పింఛను

- నిర్దేశిత ధ్రువపత్రాలను తప్పకుండా జతపర్చాలి
- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

నిర్దేశిత ధ్రుపత్రాలు కలిగిన ప్రతి ఒక్కరికీ వితంతు పింఛను అందుతుందని, అవి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి తెలిపారు. గుంటూరు నగరంలో వితంతు పింఛన్లు మంజూరవ్వని అర్జీదార్లు, అధికారులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ గుంటూరు నగరంలో సుమారు 600 మంది వితంతు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారు తప్పనిసరిగా తమ భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేయాలని చెప్పారు. నిర్దేశిత ధ్రువ పత్రాలను అర్జీకి జత చేయకుంటే పింఛను మంజూరు కాదన్నారు. పట్టణ పరిధిలో అయితే నెలకు రూ.12 వేలు, గ్రామీణ ప్రాంతం అయితే నెలకు రూ.10 వేలలోపు ఆదాయం కలిగి ఉండి, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారు, అన్ని ధ్రువపత్రాలు అర్జీతో పాటు జత చేసి జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో అందించినా సంబంధిత అధికారులకు పంపి పింఛను మంజూరుకు



మాట్లాడుతున్న లీలావతి

సహకరిస్తామని చెప్పారు. ఒంటరి మహిళలు కూడా పింఛను కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కొన్నిసార్లు రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో ఏ వాహనం ద్వారా జరిగిందో కూడా తెలియకపోతే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ఎఫ్ఐఆర్ కాపీతో తహశీల్దార్‌కు అర్జీ అందిస్తే తీవ్ర గాయాలు తగిలితే వారికి 2 నెలల్లో రూ.50 వేలు, మరణం సంభవిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు అందిస్తామని వివరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఇష్టానుసారం ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని, ప్రస్తుత చట్టాల ప్రకారం మైనర్లు బైక్‌లు నడిపినా, ప్రమాదాలు చేసినా వారితో పాటు వారి తల్లిదండ్రులలకు కూడా శిక్షలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో 15-17 ఏళ్లలోపు బాలికలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని, పోక్సో చట్టం ప్రకారం అటువంటి ఘటనల్లో నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇచ్చి వదిలి వేయకుండా, వారితో ఎక్కువ సమయం గడపాలన్నారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలోని 206 వార్డు సచివాలయాల పరిధిలో వితంతు పింఛను కోసం వచ్చిన దరఖాస్తుల్లో ఎక్కువ శాతం క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయకుంటే స్థానిక వార్డు సచివాలయంలో అర్జీలు అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.వెంకటలక్ష్మీ, న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు, జిఎంసి ఉపా సెల్ పీఓ వేణుబాబు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప నివాసితులకు ఆస్తి పన్ను

- డిమాండ్‌కు తగ్గట్టు ఆహారం సరఫరా చేయాలి
- రాజీవ్ గృహకల్ప, అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన నగర కమిషనర్




రాజీవ్ గృహకల్ప నివాసితులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - గుంటూరు

చౌడవరం రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. ఆ ప్రాంతంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను కమిషనర్ బుధవారం పరిశీలించారు. గృహకల్ప బ్లాక్‌ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రెండ్రోజుల్లో జంగిల్ క్లియర్ చేయాలని ఆదేశించారు. రెండు బోర్లు వేయడానికి పాయింట్స్ గుర్తించి, అంచనాలు సిద్ధం చేయాలన్నారు. అపార్ట్మెంట్ పైన ఉన్న నీటి ట్యాంక్‌లు, వాటిలో ప్రస్తుతం వినియోగంలో ఉన్నవి, లేనివి, నూతనంగా అవసరమైన వాటి వివరాలతో గురువారానికి నివేదికివ్వాలని చెప్పారు. నివాసితులకు ఆస్తి పన్ను వేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. డ్రెయిన్లు శుభ్రం చేయాలని, చెత్త సేకరణ చేపట్టాలని చెప్పారు. చౌడవరం మెయిన్ రోడ్‌లోని జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్ పై డ్రెయిన్ నీరు వస్తుందని, ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పారు. పరిశీలనలో ఈఈ కొండారెడ్డి, ఏఈ రవికిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లకు వచ్చిన వారికి ఆహారం అందలేదని ఫిర్యాదులు రాకుండా ఎప్పటికప్పుడు డిమాండ్‌కు తగిన విధంగా అక్షయపాత్ర సిబ్బంది అందించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పి.శ్రీనివాసులు చెప్పారు. చుట్టగుంట సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను ఆయన బుధవారం పరిశీలించారు. అన్న క్యాంటీన్లకు పేద ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని, నగరంలోని 7 క్యాంటీన్ల ద్వారా ఆహారం తింటున్నారని అన్నారు. క్యాంటీన్‌లో తాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టగుంట క్యాంటీన్‌లోకి వెళ్లడానికి ముందు ఉన్న డ్రెయిన్‌కు ఇరువైపులా బోర్డులు ఏర్పాటు చేయాలని ఈఈని ఆదేశించారు.



రేట్ పేయర్స్ అసోసియేషన్ విరాళం

అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని, అందులో భాగంగా గుంటూరు నగర రేట్ పేయర్స్ అసోసియేషన్ రూ.25 వేల విరాళం అందించడం అభినందనీయమని కమిషనర్ పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థలోని కమిషనర్ చాంబర్‌లో అసోసియేషన్ ప్రతినిధులు విరాళం చెక్‌ను కమిషనర్‌కు అందించారు. నగర అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఈసి మెంబర్ సదాశివరావు, ట్రెజరర్ సాయిరాం, సభ్యులు కృష్ణారావు పాల్గొన్నారు.

పక్కా వివరాలతో ఓటరు జాబితా ఉండాలి

స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2025 ఓటర్ల జాబితాకి సంబంధించి ఇంటింటి సర్వేను బిఎల్‌ఓలు వేగంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. ఈ అంశంపై స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సూపర్వైజరి అధికారులు, బిఎల్‌ఓలతో బుధవారం సమీక్షించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని ఓటర్ల జాబితాను పక్కాగా, సమగ్ర వివరాలతో ఉండేలా చూసుకోవాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్ల కరెక్షన్స్‌ను ఈ సర్వే సమయంలోనే పూర్తి చేసుకోవాలన్నారు. సూపర్వైజరి అధికారులు ప్రతిరోజూ వారి పరిధిలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సర్వేలో పాల్గొనాలన్నారు. సర్వేలో అందే ఫారాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడానికి అవసరమైన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. బిఎల్‌ఓలకు యాప్, లేదా ఫారాల దరఖాస్తుపై అనుమానాలు, సందేహాలు వస్తే సంప్రదించడానికి ఎన్నికల విభాగంలో సిబ్బందిని కేటాయించుకోవాలని, బదిలీలు, ఇతర కారణాలతో ఖాళీ అయిన బిఎల్‌ఓల స్థానంలో వెంటనే మరో కార్యదర్శికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులివ్వాలని ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మను ఆదేశించారు. సర్వేలో వెనుకబడిన బిఎల్‌ఓలతో మాట్లాడి ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలుకు సిఫార్స్ చేయాలని చెప్పారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.వెంకట లక్ష్మీ, మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్లలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి కె.రఘు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింధుజా మైక్రో ఫైనాన్స్, ఫ్లిప్‌కార్ట్, టెక్‌బియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, సువర్ణకుటీర, పేటిఎం అండ్ టీఎం లీజ్ కంపెనీలు ఈ మేళాకు హాజరవుతున్నాయని, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల యువతీ, యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెన్త్, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, ఎంబిఎ, పిజి చదివి, 18-35 ఏళ్ల కలిగిన వారు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్ల నకలు, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఇతర వివరాలకు 9866822697, 8790790762 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పాఠ్యాంశాల వారీగా సమయం కేటాయించాలి

డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఉచితంగా మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం తథ్యమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చెప్పారు. స్థానిక కొత్తపేటలోని ఎన్జీవో కళ్యాణ మండపంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ అభ్యర్థులు ముందుగా సిలబస్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠ్యాంశాల వారీగా సమయాన్ని కేటాయించి సిద్ధపడాలని చెప్పారు. దినపత్రికలను చదవటం ద్వారా ప్రత్యేకంగా నోట్స్ తయారు చేసుకోవాలన్నారు. గతంలో ప్రశ్నాపత్రాలను పరిశీలించి, ప్రశ్నలు సంధించే విధానాన్ని అవగతం చేసుకోవాలని, అకాడమి టెక్స్ట్ బుక్స్ ఆధారంగా తయారు చేసుకునే నోట్స్ ఎంతో ఉపయోగకరమని చెప్పారు. పోటీ పరీక్షలు సిద్ధపడే వారికి ప్రతి నిమిషమూ ఎంతో విలువైనదిగా గుర్తించాలన్నారు. అనంతరం 120 పేజీల ఎడ్యుకేషన్ సైకాలజీ మెటీరియల్‌ను ఆవిష్కరించి, అభ్యర్థులకు ఉచితంగా అందించారు. ఐఎఎస్ ఫౌండేషన్‌కు సంబంధించిన మెటీరియల్ కూడా ఆవిష్కరించి, వాటిని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు షేక్ గయానుద్దౌలా, షేక్ అహ్మద్ హుస్సేన్, ఎ.ఉమామహేశ్వరరావు, కె.సాంబశివరావు , డి.సందీప్, ఎస్.కె కరిముల్లా, డివిఆర్ ప్రసాద్, వి.సుబ్బారావు పాల్గొన్నారు.

